
RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :202 | గురువారం 03 ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



2లో

## మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు



2లో

## ఇంటర్ కాలేజీలకు జూన్ 1 వరకు సెలవులు

సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు: బోర్డు



# 42%ఇవాల్సిందే

రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి

గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు

మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు

జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి

2లో

42% రిజర్వేషన్లకు సై అనకుంటే ధర్మయుద్ధమే"సంధి కోసం కనీసం ఐదు గ్రామాలైనా ఇవ్వాలని ఆనాడు కృష్ణుడు అడిగితే దుర్యోధనుడు వినకుండా విర్రవీగాడు. చివరకు కురుక్షేత్రంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు.



# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన

గజ్వేల్: ,**మనసాక్షి:**భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్,

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.



2లో

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు



2లో

## విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

కూతురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స

నిందితుడని గంటల్లోనే పట్టుకున పోలీసులు



# ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ: ,**మనసాక్షి:**ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసేందుకు తలపెట్టిన ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకరించింది. భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు రావడంపై జిల్లా వాసుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పరిగణలోకి తీసుకుంది. పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించింది. పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం, పౌర టర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ , ఇతర మౌళిక వసతులను అభివృద్ధి చేయాలని తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఏఐఎఫ్ డైరెక్టర్ లేఖ రాసింది.

మరోవైపు.. వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు అడ్డంకులు తొలగిపోయిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు ఉండకూడదనే నిబంధన రద్దయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.



# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట సవరణ బిల్లు

చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ ,**మనసాక్షి:**వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని

మిగతా 2లో

# మృతదేహం బయటికి తీసి పోస్టుమార్టం

తన కొడుకు ను చంపేశారని తల్లిదండ్రుల ఫిర్యాదు

17 రోజుల తర్వాత మృతదేహం వెలికి తీసి పోస్టుమార్టం



**దేవరకొండ ఏప్రిల్ 02 మనసాక్షి :**

నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఈ నెల 18వ తేదీన మధ్యాహ్నం పొలం కి వెళ్లిన షబ్బీర్ (14) ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చి పొలం దగ్గరికి వెళ్లి చూస్తే షబ్బీర్ అక్కడికే మృతి చెందడం జరిగింది అని తల్లిదండ్రులు తెలియజేయడం జరిగింది. షబ్బీర్ తల్లిదండ్రులకు గత రెండు సంవత్సరాల నుంచి పొలం కు వెళ్లడానికి బాట లేకపోవడం వలన తరచుగా గొడవలు జరుగుతున్నాయి. షబ్బీర్ పక్కన ఉన్న పొలం వాళ్ళే షబ్బీర్ కు హత్య చేశారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. షబ్బీర్ చనిపోయిన మూడు రోజుల తర్వాత పొలం దగ్గరికి వెళ్లి చూడగా షబ్బీర్ చెప్పులు ఒక్కొక్క చెప్పు ఒక్కొక్క దగ్గర ఉండటం వలన అదేవిధంగా తువాల బట్ట కూడా వేరే వేరే దగ్గర ఉండటం వలన షబ్బీర్ తల్లిదండ్రులకు అనుమానం వచ్చింది. తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో కేసు ఫిర్యాదు చేయడం జరిగింది.



అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బుధవారం మధ్యాహ్నం మండల అధికారులు , దేవరకొండ ఎమ్మార్వో, దేవరకొండ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, దేవరకొండ ఎస్సై, పడమటిపల్లి సెక్రటరీ, దేవరకొండ ఆర్ ఐ సమక్షంలో పోస్టుమార్టర్ నిర్వహించడం జరిగింది.

# సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ



హైదరాబాద్: ,**మనసాక్షి:**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరపున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఏంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఏంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు.



# మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు

హైదరాబాద్: మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అక్కడ అనేకులను ఖాళీ చేయించిన ప్రభుత్వం తాజాగా మూసీ పరిసరాల్లో నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. మూసీ పరిసరాల్లో ప్రణాళికా రహిత నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జేఎండీ, డీటీసీపీ, జీహెచ్‌ఎంసీ చీఫ్



ఎ÷-లానర్, హెచ్‌ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. 50 నుంచి 100 మీటర్ల వరకు కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. మాస్టర్ ఎ÷-లాన్ ఖరారయ్యే వరకు, కమిటీ- క్లియర్ చేసేంత వరకు ఏవిధమైన కొత్త అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వం ఆదేశించింది. మూసీకి 100 మీటర్ల వరకు ప్రభుత్వ పనులు చేపట్టాలన్నా ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసింది.

# ఇంటర్ కాలేజీలకు జూన్ 1 వరకు సెలవులు

హైదరాబాద్,:తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతులను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

హైదరాబాద్,: తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్

సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.

అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

# లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా

పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో

ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు-

ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

# 42%ఇవాల్సిందే



న్యూఢిల్లీ: బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన

ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పెన్ పహాడ్ ఏప్రిల్ 2 మన సాక్షి:



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి తేదీ 1.4.2025 రోజున రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో చిన్న ప%శీ%గు జనార్ధన్ తండ్రి రాములు వయసు 36 సంవత్సరాలు అను అతను తన ఆటోలో పోనుగోడు నుంచి సూర్యాపేట వైపుకు వెళుతుండగా మార్గ మధ్యలో సింగారెడ్డి పాలెం గ్రామం ఊరి చివరకు రాగానే రోడ్డు పైన ట్రాక్టర్ డ్రైవర్ అయినా చింతకాయల బాలకృష్ణ అను అతను తన ట్రాక్టర్ కు ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఆజాగ్రత్తగా రోడ్డుపై ట్రాక్టరు నిలపగా చిన్నపంగు జనార్ధన్ యొక్క ఆటో అదుపుతప్పి ట్రాక్టర్ ట్రాలీ కి వెనుక వైపు ఢీ కొట్టగా జనార్ధన్ అక్కడికక్కడే మృతిచెందినాడు మరణించినాడు అని తన భార్య అయిన లక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై గోపికృష్ణ కేసు నమోదు చేయనైనది.

## హార్ట్ బ్రేకింగ్.. హెచ్‌సీయూ భూముల వివాదంపై అనసూయ కామెంట్

**హైదరాబాద్:** హెచ్‌సీయూ విద్యార్థులకు పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వెస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది.

# విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

విశాఖపట్టణం: మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర

గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. యువతి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం యువతి.. గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ.. యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా.. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు.

నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత

బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ



**మిర్యాలగూడ ఏప్రిల్ 2 మన సాక్షి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని 6 వ వార్డ్ ఇందిరమ్మ కాలనీ మరియు బాపూజీ నగర్ లోప్రారంభించి లబ్ధి దారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ లో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేక బియ్యం తప్పు దారి పట్టించి కొందరు దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారుప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందనే ఉద్దేశంతో.. పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించింది అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందని అన్నారుఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణ మాఫీ, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాల సప్సిడి , నిరుద్యోగుల కోసం వేల ఉద్యోగ నియామకాలు, ఇప్పుడు నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ పెదలకు అండగా ఉంది అని

అన్నారు.ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలను చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రతి పక్ష నాయకులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టే విధంగా ప్రతీ ఒక్క నాయకుడు, ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు.

RNI.Title code : TELTEL 02072

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ epaper.manasakshi.in బుధవారం 02 ఏప్రిల్ 2025

## మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

### ఆ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు



హైదరాబాద్: **,మనసాక్షి:**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్య నేతలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్‌రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని

నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం : వాతావరణశాఖ



హైదరాబాద్:**,మనసాక్షి:** మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరీన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచి ర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాల పల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని కొన్ని జిల్లాలలో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్టంగా ఆదిలాబాద్‌లో 41 కనిష్టంగా రామగుం డంలో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మంగళవారం తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్,

మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది.

## కంచ గచ్చిబౌలి భూముల్లో

# రేపటివరకు పనులు ఆపాలి



హైదరాబాద్: **,మనసాక్షి:**నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న ధర్మాసనం.. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏప్రిల్ 3 (గురువారం) వరకు పనులు ఆపాలని ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది.కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు కొనసాగాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) తరపున ఎల్. రవిశంకర్ వాదనలు వినిపించారు. “గత ఏడాది జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయినా సుప్రీంకోర్టు తీర్పులకు లోబడే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల వద్ద భారీ వాహనాలను ఉపయోగించి చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీ వేయాలి.వన్య ప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ పర్యటించాలి. నెల రోజుల పాటు అధ్యయనం చేయాలి. అక్కడ మూడు లేక్‌లు ఉన్నాయి. రాక్స్ ఉన్నాయి. ఎన్నో రకాల అరుదైన జంతువులున్నాయి. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. అయితే, ఇక్కడ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ భూముల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి” అని కోర్టుకు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

“2004లో ఈ భూమిని ఐఎంజీ అకాడమీకి అప్పగించారు. ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఈ భూములను వినియోగించలేదు. దీంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసింది. ఆ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదు. దీనికి ఆనుకొని ఉన్న హెచ్‌సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారు. నాలుగు హెలీప్యాడ్‌లున్నాయి. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయి. పిటిషనర్ల వాదనల ప్రకారం ఆయా ప్రాంతాలను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ లెక్కన హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదు” అని ఏజీ వాదనలు వినిపించారు.ఇప్పటివరకు ఈ భూమి అటవీ భూమి అని ఒక్క వాదన కూడా లేదు. కంచ గచ్చిబౌలి భూములు.. అటవీ భూములని ప్రభుత్వం సైతం ఎక్కడా నోటిపై చేయలేదన్నారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు కేటాయించిన స్థలం మాత్రమేనని.. అటవీ భూమి కానే కాదన్నారు. నిజాం కాలం నుంచి ఈ భూమి ఇది బీడు భూమిగానే ఉందని కోర్టుకు తెలిపారు. అయితే, ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని హైకోర్టు ఏజీని ప్రశ్నించింది. సర్వే నెంబర్ 25లో ఉన్న ఈ భూములను పలు అవసరాలకు కేటాయిస్తూ వచ్చారని న్యాయస్థానానికి తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం రేపటి వరకు ఆ భూముల్లో పనులు ఆపాలని ఆదేశిస్తూ.. పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది.



# ఉద్రిక్తంగా

## హెచ్‌సీయూ ప్రాంతాలు

### విద్యార్థులను చితకబాదిన పోలీసులు

హైదరాబాద్:,మనసాక్షి: హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని

నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును

# ఛేదించిన పోలీసులు

హైదరాబాద్, **,మనసాక్షి:**: వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు చేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి



తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. గత నెల 27న శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను

**వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త విచారణలో విస్తుపోయే నిజాలు**

ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు.

## ముగిసిన పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్:,మనసాక్షి:** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు



ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

### సమయాన్ని పొడిగించిన యాజమాన్యం

హైదరాబాద్:**,మనసాక్షి:** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది



నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిన్న గూడూరు ఏప్రిల్ 02 మన సాక్షి**

చిన్న గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు ఇందిరమ్మ రాజ్యం లోనీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా ఈ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అని తెలిపారు.

ఈపథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు మాత్రమే నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహమ్మద్ అలీ డోర్నకల్ బ్లాక్



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి డీలర్ గాడిపెల్లి సత్యనారాయణ వారి వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**పెద్దపల్లి, ధర్మారం,ఏప్రిల్ - 02:మన సాక్షి,**



క్లిష్టమైన పరిస్థితిలో ఉన్న ఒక మహిళకు అత్యవసర చికిత్స అందించి మహిళ ప్రాణాలు కాపాడారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలపల్లి మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన ఓ మహిళ కడుపునొప్పితో బాధపడుతూ స్థానిక పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ హాస్పటల్ లో చికిత్స నిమిత్తం బుధవారం సాయంత్రం(ఈరోజు) వెళ్ళారని. సకాలంలో స్పందించి వైద్య బృందం మెరుగైన చికిత్స అందించి, అత్యవసరమైన శాస్త్ర చికిత్స నిర్వహించి,మహిళకు అవసరమైన రక్తాన్ని కూడా సకాలంలో సమకూర్చి చికిత్స అందించి మహిళ ప్రాణాలు కాపాడారని ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. శాస్త్ర చికిత్సలో పాల్గొన్న వైద్య బృందం బృందం డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని, మరియు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. అవసరమైన రోగులు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**మాడుగులపల్లిబీ ఏప్రిల్ 02,మన సాక్షి:**

మాడుగులపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై చలివేంద్రాన్ని ఎంపీడీవో తిరుమల స్వామి ఎస్సై కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కావడంతో బాటసారిలకు ఇబ్బందులు కలగకుండా ఇలాంటి చక్కటి అవకాశం కల్పించినందుకు గ్రామపంచాయతీ వారికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పుల్లెంల సైదులు, ఎంపిఓ సంగీత, సెక్రెటరీ కాసిం, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయ ప్రతిష్టాపన



**మల్లాపూర్ ఏప్రిల్ 02 మన సాక్షి**

మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మేడాలమ్మ, కేతమ్మ సహిత మల్లికార్జున ఆలయ నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా నేడు నిర్వహించిన విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో హాజరై ఒగ్గు పూజారులు,దేవస్థానం అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లన్న స్వామి వారు నా స్వంత గ్రామం రాఘవపేట ని చల్లగా చూడాలని గ్రామ,నియోజకవర్గ ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవిస్తూ,మంచిగా పంటలు పొందలని కోరారు అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యే ,నాయకులను సాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, అధికార ప్రతినిధి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి,మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకులు కదుర్క నర్సయ్య,శరత్ గౌడ్,రమేష్ రెడ్డి,జీవన్ రెడ్డి,బిట్ల నరేశ్,నరేశ్,లక్ష్మీ నారాయణ,సుద్ధ రాజుకుమార్, సురేష్,సతీష్ లతో పాటు యాదవ సంఘ సభ్యులు బోయిని సిద్దయ్య,అల్లే ఎల్లయ్య,రాజారెడ్డి,భాస్కర్,రవికుమార్ యాదవ్,రాకెష్ యాదవ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఆర్ట్స్ విభాగంలో నూతన కోర్సు ప్రవేశపెట్టాలని వినతి



**జగిత్యాల,ఏప్రిల్02,(మన సాక్షి)**

తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఆర్ట్స్ విభాగంలో చరిత్ర, కామర్స్,అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం అనే సబ్జెక్టులను కలిపి హెచ్. సి.ఈ.సి.అనే నూతన కోర్సును ప్రవేశపెట్టాలని చరిత్ర పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (బాలురు) స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులో జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న చరిత్ర జూనియర్ లెక్చరర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఆర్ట్స్ కోర్సులలో మార్పులు చేయకపోవడం వలన జూనియర్ కళాశాలల్లో రోజు రోజుకు అడ్మిషన్లు తగ్గి, మానవీయ శాస్త్రులు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక అవకాశాలకు అనుగుణంగా ఇంటర్మీడియట్ ఆర్ట్స్ విభాగంలో హెచ్.ఈ.సి, సి.ఈ.సి కోర్సులను కలిపి హెచ్. సి.ఈ.సి.కోర్సు ప్రవేశపెట్టినట్లయితే విద్యార్థులు గ్రూప్-1,2,3,4, టీచర్స్, కానిస్టేబుల్స్, వంటి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగాలలో అనేక ఉద్యోగాలు సాధించుటకు దోహదపడుతుందన్నారు. సాంకేతిక కోర్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తే విద్యార్థులలో నైతిక విలువలు పతనమై సామాజిక అభివృద్ధి కొరబడుతుందని, ఆర్ట్స్ కోర్సులలో మార్పులు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పి. తిరుపతి, చరిత్ర జూనియర్ లెక్చరర్లు సుదర్శన్, దేవేందర్, నరేష్, రాంప్రసాద్, రజిత, నిర్మల, శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మన సాక్షి:**

మండలం లోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆద్వర్యంలో సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. అదే విధంగా డీసీఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డ్ లో కేంద్రంను చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...రైతులు దళారులను ఆశ్రయించకుండా... కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఆర్టీసి బిడ్డలను సన్మానించి ఆర్టీసీ.ఎండి. సజ్జానార్



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**

టీజీ పి ఎ స్సి గ్రూప్ 1 లో ర్యాంకులు సాధించిన ఆర్టీసి కార్మికుల బిడ్డలను బుధవారం హైదరాబాద్ లో టీజీఎస్. ఆర్టీసి ఎండి. వి సి. సజ్జనార్ ఘనంగా సన్మానించారు. నారాయణపేట ఆర్టీసి డి పోలో పని చేస్తున్న ఇద్దరు కార్మికుల కూతుళ్ళు టీ జి పి ఎస్సీ గ్రూప్ 1 లో అసమాన ప్రతిభ కనబరిచి ఒకర్ డిప్యూటీ కలెక్టర్ గా మరొకరు డీస్పిగా ఉద్యోగాలు సాధించారు.నారాయణపేట డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న ఎరుకలి శ్రీనివాస్ మొదటికూతురు కుమారి వీణ 484.5 మార్కులతో 118 వ ర్యాంకు సాధించింది.మల్టీ జోన్ లో 3వ ర్యాంక్ సాధించింది. అలాగే డిపోలో ట్రాఫిక్ డిప్యూటీ సూపరింటెండ్ గా పనిచేస్తున్న వాహిద్ కూతురు ఫాహీమినా ఫైజ్ 126 వ ర్యాంక్ సాధించింది.వారిని వారి తల్లిదండ్రులను ఎం డి. సజ్జనార్ హైద్రాబాద్ కు పిలిపించుకుని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతు నారాయణపేట డిపో నుంచి ఇద్దరు,వనపర్తి డిపో నుంచి ఒకరు గ్రూప్ 1లో సత్తా చాటడం ఆర్టీసి కే గర్వకారణమని అన్నారు.ఆర్టీసి కార్మికులుగా తీరిక లేకుండా ఉద్యోగం చేస్తూ పిల్లల భవిష్యత్తుకి పాటుపడి వారిని తీర్చిదిద్దిన తల్లిదండ్రుల కృషి అభినందనీయం అన్నారు.వారిని స్ఫూర్తిగా తీసుకుని పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్ ఎం లు,ఈ డి,డి ఎం లావణ్య లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవం

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 02మన సాక్షి**



శేరిలింగంపల్లి డివిజన్, ఆదర్శ్ నగర్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరోజు వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గుణశేఖర్ ,సురేష్, సత్య కుమార్, అశోక్, మురళి, బాలకృష్ణ, రజినీకాంత్ ,శ్యామ్, రాజు, ఆనంద్, శివకుమార్ , మంజునాథ్, నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ వర్ధంతి



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 02మన సాక్షి**

బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ రోడ్డు వద్ద గలసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ , కార్పొరేటర్లు ,ఉప్పలపాటి శ్రీకాంత్ , దొడ్ల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , సోదరులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ , ప్రధాన కార్యదర్శి లీలానంద. కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ , గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ , యాదగిరి గౌడ్, కరుణాకర్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ , ఏకాంత్ , లింగం గౌడ్, మల్లేష్. రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ . వీరేందర్ , పవన్ , సాయికుమార్ , జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**ఖమ్మం బ్యూరో మన సాక్షి**



ఖమ్మం : లకారం ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ తో కలిసి ఘన నివాళులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాజ్య స్థాపన కోసం బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడు చక్రవర్తి . ఆయన ఆశయాలు సాధించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య ను బలోపేతం చేసేందుకు కృషి మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మన సాక్షి :**



ప్రభుత్వ విద్య ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కట్టుకాచారం పాఠశాల లో 50 మంది విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ప్లేట్స్, గ్లాసులను బుధవారం పంపిణీ చేశారు. సురేష్నాయక్ జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అనంతరం దాత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామదాసు నాయక్, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్, కళ్యాణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (మన సాక్షి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు .

ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర , మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, విజయ్, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల నిరసన



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మన సాక్షి:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాలు ఆపాలంటూ ఆందోళన చేస్తున్న స్థానిక విద్యార్థులు, సిపిఐ(ఎం) నాయకులపై ప్రభుత్వ అక్రమ అరెస్టులు, లాటిచార్జ్, నిర్బంధకాండకు వ్యతిరేకంగా బుధవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తొలుత పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రదర్శనగా బయలుదేరి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే సెంట్రల్ యూనివర్సిటీ భూములను కమర్షియల్ అవసరాల నిమిత్తం అమ్మాలనుకోవడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, ఎరదేశి నరసింహారావు, దండా సూర్యనారాయణ, శీలం అప్పారావు, ఎలమద్ది లెనిన్, పొన్నం శివరాజు, చింతలపాటి భాస్కర్, తెల్లమేకల శేషుబాబు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల పోరుబాట

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 02 మన సాక్షి**

జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో, టీపిసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పోరు గర్జన మహాధర్నా. రాగం నాగేందర్ యాదవ్ ఆదేశాల మేరకు పాల్గొన్న శేరిలింగంపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాజీ ఎంపి హన్మంత్ రావు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, ప్రొఫెసర్ కోదండరామ్, టీపిసీసీ జనరల్ సెక్రటరీ యాదావ మహాసభ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రముఖ సినీ నటుడు సుమన్, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం



**ఖమ్మం బ్యూరో మన సాక్షి**

రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని, అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేస్తారన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్, ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవ్, షేక్ జానీపాష, మధుశ్రీ, దేవేందర్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అర్షద్, గణేశ్, ఫయాజ్, జాకీర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# వెనకబడ్డ వారిని ముందు వరసకు తీసుకరావాలి

## క్షేత్ర స్థాయిలో విద్యార్థుల ప్రగతి ని పరిశీలించిన ప్రాథమిక విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మిబాయి,



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మన సాక్షి:**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల ను ప్రాథమిక విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మిబాయి బుధవారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న ఏ.ఐ. విద్య తీరు ను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రగతి ని ప్రశంసించారు. విద్యార్థుల చేత దగ్గర ఉండి ఏ.ఐ. విద్య కు సంబంధించిన పాఠ్యాంశాలను అడిగి సమాధానాలను తెలుసుకున్నారు. ఏఐ విద్య తీరు పై సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... చదువులో వెనకబడ్డ విద్యార్థులను ఈ విద్య ద్వారా ముందు వరసకు తీసుకరావాలని సూచించారు. విద్యార్థులు ఎఫ్.ఎల్.ఎన్. లో చదవటం, వ్రాయటం దారాళంగా వచ్చేలా ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లోని పదో తరగతి పరీక్ష కేంద్రం ను పరిశీలించారు. రామదాసు ధ్యాన మందిరం ను సందర్శించి... ప్రత్యేక పూజలు నిర్వహించారు. బౌద్ధక్షేత్రం సందర్శించారు. చరిత్ర యెక్క విశిష్టత ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, సింగారెడ్డిపాలెం ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మన సాక్షి :**

సర్వాయి పాపన్న సేవలు మరవలేనివి అని శ్రీ కంతమహేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ మారగాని వెంకయ్య పేర్కొన్నారు. మండలం లోని పైనంపల్లి లో బుధవారం పాపన్న విగ్రహం వద్ద వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొఘలాయిల దౌర్జన్యాలను ఎదురించి..తెలంగాణ ప్రాంతం ను కాపాడిన వీరుడు అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తి ఆదర్శం అన్నారు. ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉసిరికాయల లక్ష్మయ్య, మారగాని వీరబాబు, కలకుంట్ల వెంకటేశ్వర్లు, నరసింహారావు, కొండా రమేష్, ఉపేందర్, సత్యం, మారగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




**ఖమ్మం బ్యూరో మన సాక్షి**

బహుజన యోధుడు, బహుజన చక్రవర్తి, చత్రపతి శివాజీ సమకాలికుడు, గోల్కొండ కోటను జయించిన మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గోపా గౌరవాధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ బుధవారం శ్రీనివాస నర్సింగ్ హోమ్ లో 315 వ వర్ధంతి పురస్కరించుకొని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ సమావేశానికి హాజరై పాపన్న చిత్రపటానికి ఘనంగా పూలతో సత్కరించి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న స్ఫూర్తితో బహుజన కులాలన్నీ ఏకమై, రాజ్యాధికార దిశగా పయనించాలని, గోల్కొండ కోటను జయించిన ధీరుడు పాపన్న అని, ఖమ్మం జిల్లాలో ఉన్న బహుజనలు ఏకమై జంగు సైరన్ మోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, జనగామ జిల్లాకి సర్దార్ సర్వాయి పాపన్న పేరు ప్రకటించాలని , వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల గోపా జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి గండు యాదగిరి గౌడ్,గోపా జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# వీధి నాటకాలకు కళాకారులు జీవం



**దోమ ఏప్రిల్ 02 మన సాక్షి :**

గ్రామాల్లో అంతరించి పోతున్న వీధి నాటకాలకు కళాకారులు జీవం పోస్తున్నారని కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు.దోమ మండలం ఊటుపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి భజన భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి మహత్యం వీధి నాటకానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామాల్లో నాటకాలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. వీధి నాటకానికి తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం, బీసీ సంక్షేమ అధ్యక్షులు గోవర్ధన్, ఊటుపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు, బోయిని జంగయ్య, బండి ఎల్లయ్య, కావాలి నారాయణ సత్యనారాయణ,అనంతయ్య, జగన్, నాగర్జున్ ,గోపాల్, గుగ్గిల మల్లేష్, బంటు శివయ్య, కె. వెంకటయ్య, మంగలి శ్రీశైలం,,నర్సింలు,నారాయణ, అశోక్,కృష్ణయ్య,పాత్రధారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**ఖమ్మం బ్యూరో మన సాక్షి**

సమసమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ పిలుపునిచ్చారు . బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో గౌడ గోపా ప్రముఖులు బోడపట్ల వెంకన్న గౌడ్ , బిచ్చాల తిరుమలరావు గౌడ్ , డా.బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ , డా.కేసగాని రాజశేఖర్ గౌడ్ , పోతగాని కృష్ణారావు గౌడ్ , ఊడుగు శ్రీనివాసరావు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ , తోలుపునూరి దానయ్య గౌడ్ , పెద్దపోలు వెంకటేశ్వర్లు గౌడ్ మారగాని పూర్ణచంద్రరావు గౌడ్ , చేబ్రోలు ఇంద్రసేన గౌడ్ కప్పల మధు గౌడ్ , సింగం జనార్ధన్ గౌడ్ , బండి నాగేశ్వరరావు గౌడ్ , వీరేందర్ గౌడ్ , బాలకృష్ణ గౌడ్ కుమిలి శ్రీనివాసరావు గౌడ్ అబండి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలి



**దోమ ఏప్రిల్ 02 మన సాక్షి.**

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని,పర్యావరణాన్ని కాపాడాలని, విద్యార్థుల మీద, విద్యార్థి నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని,నిన్న సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ నేడు సిపిఎం రాష్ట్ర కమిటి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ... 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బుస్స చంద్రయ్య, ఎండీ. హబీబ్, సత్తయ్య, యాదగిరి, మహిపాల్ రెడ్డి, రఘురాం,సీఎహ్. సత్యయ్య, విజయ్, చెన్నారెడ్డి రాంచెంద్రయ్య, లాలప్ప, మొగులయ్య, ఆనంద్, జంగయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.....

# సేవాభారతి,ఇన్ఫోసిస్ నిర్మాణ్ ఆధ్వర్యంలో జాబ్ మేళ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలో సేవా భారతి మరియు ఇన్ఫోసిస్ నిర్మాణ్ ఆధ్వర్యంలో ఈనెల 4న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సేవా భారతి పాలమ్మురు విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నారాయణపేట జిల్లాలోని పదవ తరగతి ,ఐటిఐ ,ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ చదువుతున్న మరియు సమానమైన అర్హతలు కలిగినటువంటి విద్యార్థులు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్ లో ఈనెల 4న శుక్రవారం ఉదయం 10గం.లకు సేవా భారతి మరియు ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఫాక్స్ కాన్, ఆవిష్కరణ్, ప్రీమియర్స్ ఎనర్జీస్ మరియు బ్లింకిట్ తదితర కంపెనీలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొను విద్యార్థులు తమ యొక్క రెస్యూమ్, ఆధార్ కార్డు,సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు ఫోటో మొదలగునవి తీసుకొని రాగలరని సేవా భారతి పాలమ్మురు విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 02 మన సాక్షి**



రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండను ఆక్రమించి ఉద్యమించిన మహనీయుడు, ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ అన్నారు. డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విశ్రాంతి ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, చామకూరి ఐలయ్య గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్,కెఎస్ పిఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.మహేష్ కుమార్ గౌడ్,ఎస్ఎస్ పిజిఏ అధ్యక్షుడు చీకటి అశోక్ గౌడ్, కంఠమహేశ్వర గౌడ సంఘం అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్, గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీకటి శ్రీనివాస్, వెంకన్న గౌడ్ వెంకన్న, వెంకన్న,సోమయ్య గౌడ్,శోభన్ బాబు, వెంకన్న, కమలాకర్, రవి, పనస ప్రవీణ్ గౌడ్,ఎల్లా గౌడ్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**దమ్మపేట, ఏప్రిల్ 02, మనసాక్షి :-**

దమ్మపేట మండలం, దురదపాడు గ్రామంలో కాసాని మంగేశ్వరావు, నాగప్రసాద్ బ్రదర్స్ నివాసం ఎదురుగా గల తాటివనంలో తెలంగాణ చత్రపతి శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నాగుపల్లి, దమ్మపేట గ్రామాలకు చెందిన గౌడ బంధువులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పటాన్ని కి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాసాని నాగప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవానికి, ధీరత్వానికి, ప్రతీక అని, తెలంగాణ బహుజన వీరుడని, రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి సంవత్సరం వారి వర్ధంతి, జయంతి రోజున ఆ మహనీయుని స్మరించుకొని, పాపన్న ను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని సామాజిక వర్గాలతో కలిసిమెలిసి సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు కాసాని మంగేశ్వరరావు, నాగప్రసాద్, వంగల రాంబాబు, జై గౌడ్ సేన రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి నాయుడు రాధాకృష్ణ, నాగుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగాని నాగేశ్వరరావు, నాయుడు సతీష్, మిడత శ్రీను, అశ్వారావుపేట గౌడ సంఘం సభ్యులు కొనకళ్ళ శ్రీను, పర్సా రామేశ్వరరావు, మిద్దె లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**కొల్చారం, ఏప్రిల్02, మన సాక్షి**

కొల్చారం మండలం పోతాంశెట్టిపల్లి కాలానికి చెందిన సోమన్నగారి సరస్వతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ గజిని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల నిమిత్తం తనవంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల రాజాగౌడ్, చింతకుంట ఏగొండ, ఆంజనేయులు,జంగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

## ప్రభుత్వవిప్: రామచంద్రు నాయక్



**నర్సింహులపేట,ఏప్రిల్ 02, మనసాక్షి**

రాష్ట్రంలోని పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ధ్యేయమని ప్రభుత్వవిప్,డోర్నకల్ ఎంఎల్ఏ రామచంద్రు నాయక్ అన్నారు. బుధవారం నర్సింహులపేట మండలంలోని వంతడపల, పెద్దనాగరం,రామన్నగూడెం గ్రామాలలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకమైన దొడ్డు బియ్యం ఇవ్వడంతో పేదలు దొడ్డు బియ్యం తినలేక దళారులకు అమ్ముకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం కృష్ణవేణి, తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ సురేష్ ,జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, మండల పార్టీఅధ్యక్షుడు జినుకలరమేశ్,మండల నాయకులు రవీందర్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి,చిగ్రసతీష్, యాకయ్య,సంజీవ,మైబుఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి, ఏప్రిల్ 02 మనసాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో 315వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు చుక్క అల్లాజిగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఏళు దాటిన ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.తెలంగాణ బహుజన ప్రజానీకానికి ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని అన్నారు.ఆయన ఆశయాలు కొనసాగిస్తూ ఐక్యమత్యంతో కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాలూక ఉపాధ్యక్షుడు గంగా రవి,టౌన్ ప్రెసిడెంట్ గజ్జ వెంకటయ్య గౌడ్,యువజన అధ్యక్షుడు గుండ్రాతి నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి గజ్జ రాఘవేందర్ గౌడ్,అల్లాజీ,నరసింహ,శివ, వెంకటేష్,అంజి,సాయి, మనోజ్,లు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం

**మల్లాపూర్ ఏప్రిల్ 02 మన సాక్షి**



రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడు నాణ్యత గల భోజనాన్ని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినరు. మల్లపూర్ మండల్ పాత దంరాజ్ పల్లి లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు రేషన్ షాప్ డీలర్ బండారి ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగలి వెంకటి కడకుంట్ల శంకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లి లక్ష్మణ్ పల్లపు రాజశేఖర్ పాల్గొన్నారు

# రైతులకు పంట్టలపై సలహాలు. సూచనలు

**మందమర్రి రూరల్2 ఏప్రిల్ మనసాక్షి.**



మండలంలోని సండ్రోంపల్లిరైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన రైతులకూపంటలపై అవగాహన సదస్సులో ఏ.డి.ఏ.భానుప్రసాద్ మాట్లాడుతు వివిధ పంటల సాగులో రైతులు విరివిగా సాంకేతిక పరమైన సలహాలు వ్యవసాయ అధికారుల నుండి మాత్రమే పొందాలని అదే వివిధ పంటల సస్యరక్షణ చర్యల్లో సలహాలు, సూచనలు అందించడానికి వ్యవసాయ అధికారులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని,తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు . రైతులు ఐలయ్య,రాజిరెడ్డి,లింగారెడ్డి,గోలెం మల్లేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి




**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు .రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్ ,బలరాం అంజిలయ్య గౌడ్, జోషి,అరుణ్ కుమార్,బొమ్మనపాడు బాల్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అడవుల్లో ఒక రోజు.. విద్యుత్ ఉద్యోగులు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 02, మన సాక్షి :**

నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలకు మద్దతుగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. విద్యుత్ బీసీ రాష్ట్ర నాయకులు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ప్రత్యేక సేవ బృందం ఏర్పడి, నల్లమల అడవుల్లో ఒక రోజు కార్యక్రమంలో భాగంగా కొల్లం చెంచుపెంటకు చేరుకుంది. అమరాబాద్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఈ ప్రాంతంలో గిరిజన కుటుంబాలు మౌలిక వసతుల లేకుండా జీవనం సాగిస్తున్న సంగతి తెలుసుకుని, విద్యుత్ శాఖ రెవెన్యూ ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధ్యతగా ముందుకు వచ్చిన విద్యుత్ ఉద్యోగులు ప్రతి కుటుంబానికి దాదాపు ▯5,000 పై విలువైన వంటకు సంబంధించిన స్టీల్ సామాన్లు, బిందెలు, బకెట్లు, గిన్నెలు, చేనేత దుస్తులు, దుప్పట్లు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, బంగారు రవికుమార్, మల్లోజు పాండురంగ, ఎక్కల శెట్టి కృష్ణ, కుక్కల సతీష్, రాజశేఖర్, కుసుమ విజయ, రాధిక, అరుణ్ కుమార్, గడేరాజు వెంకటేష్, సర్వేశ్వర్, అశోక్, భాస్కర్, అరుణ్ కుమార్, కుసుమ విజయ, గూడూరు శ్రీలత, రామకృష్ణ, గుడిసెల ప్రభాకర్, నాగరాజు, కోటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు. “చెంచు గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తాం” అని విద్యుత్ శాఖ సేవా బృందం పేర్కొంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**మంగపేట ఏప్రిల్ 2, మన సాక్షి**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %ు% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకు సూచనల మేరకు ఈ రోజు మంగపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ఆధ్వర్యంలో ఇటీవల పలు గ్రామాల్లో అనారోగ్యం బాధపడుతూ చికిత్స పొంది వారి మెడికల్ బిల్లు కై సీఎంఆర్ ఫండ్ నుండి విడుదల అయినా మంగపేట మండలం లోని పలు గ్రామాలలోని 16 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమం. జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు...

**నిజామాబాద్ జిల్లా : భీంగల్ ఏప్రిల్ 02 : మన సాక్షి**

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. జిల్లాలో 22,915 మంది విద్యార్థులకు 142 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. చివరి రోజు పరీక్ష రాసిన విద్యార్థులు తమ అనుభవాలను చెప్పారు. పరీక్ష మొదటి రోజు భయపడినా.. చివరి వరకు పరీక్షలు బాగా రాశామని చెప్పారు. మంచి మార్కులతో పరీక్షలు పాస్ అవుతామన్నారు.

# సన్న బియ్యం పంపిణి ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 02 మన సాక్షి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ ,నార్నె శ్రీనివాసరావు డసో శ్రీనివాస్, పుల్లయ్య, టీమ్ గోపి కృష్ణ లతో ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.

# పాపన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 02,మన సాక్షి:**

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో దళిత బహుజనులు రాజా అధికారం కోసం ఉద్యమించాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడారు. మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం హర్షనియమన్నారు. 12 మందితో ఏర్పాటైన పాపన్న గౌడ్ సైన్యం 12,000 మంది సైన్యాన్ని తయారుచేసి బహుజన రాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, ప్రతీక అన్నారు.పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్క బహుజన బిడ్డ తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలదరుడు దేవత్ కిషనాయక్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టణ గౌరవ సలహాదారుడు మాజీ రెడ్డి గోపాల్ రెడ్డి బానోతు జానీ నాయకు కొత్తపల్లి వెంకన్న పట్టేటి కిరణ్ తన్నీరు వాసు శ్రీనివాస్ రెడ్డి రాపర్తి జానయ్య శ్యామ్ సారగండ్ల కోటేషూ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మన ఆచార సంప్రదాయాలు పాటించాలి: ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి



**నడిగూడెం ,ఏప్రిల్ 02 ,మన సాక్షి:**

మండలంలోని కరివిరాల గ్రామంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల యందు ఉపాధ్యాయులు, విద్యార్థుల తో కలిసి సాంప్రదాయ బద్ధమైన దుస్తులు ధరించి, పాఠశాలకు హాజరైనారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, పిల్లలు అందరూ కలిసి తెలుగు సంవత్సరం తొలి పండుగ అయిన ఉగాది,ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ పండుగల గొప్పదనాన్ని గురించి పిల్లలకు వివరించారు. ఈ. ఈ కార్య క్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ యం. సాయి ఈశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్య బుద్ధులతోపాటు మన ఆచార సాంప్రదాయాలు తప్పక పాటించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం యస్ ఐ జి. అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు క్రమశిక్షణతో పాటు పండుగల ప్రతీకలు తెలుసుకోవాలని జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మరియు పిల్లలు పాల్గొన్నారు....

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



**మంగపేట ఏప్రిల్ 2, మన సాక్షి**

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం ఒరిస్సా కాలనీలోని బుధవారం రహదారి పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తాకి. మేతకు వెళ్ళిన గేదెలు రోడ్డు పక్కన ఉన్న నీటి గుంత నుండి దాటి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన రైతు యాసం వెంకటమ్మ, కు చెందిన ఆవు విద్యుత్ షాక్తో మృతి చెందింది. మరికొన్ని ఆవులు, గేదెలు, తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాయి. ఆవు, మృతి చెందడంతో యజమాని యాసం వెంకటమ్మ, రామ్మూర్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**మాడుగులపల్లిబీ- ఏప్రిల్ 02: మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని బుధవారం రోజు మాడుగులపల్లి మండలం కనేకల్ గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ప్రారంభించారు అనంతరం కొండేటి మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరు పేద ప్రజల ఆకలిని తీరుస్తుందని సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు లేకుండా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున అందాలని రేషన్ పంపిణీదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకన్న యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి శంకర్ మాజీ సర్పంచ్ బొడ యాదయ్య చింత రెడ్డి సైదిరెడ్డి చెన్నయ్య దుర్గయ్య చలమంద సతీష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై విద్యార్థులకు అవగాహన



**నడిగూడెం ఏప్రిల్ 02,మన సాక్షి:**

మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్ లో బుధవారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ మొలుగూరి గోపయ్య (గోపి ) మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనం మన ఆరోగ్యాన్ని మరచి పోతున్నామన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో అనేక రకాల ప్రాణాంతక జబ్బులు వస్తున్నాయన్నారు. దీంతో నేల సారం పూర్తిగా దెబ్బ తింటున్నదని భవిష్యత్ లో పంటలు పండడం కూడా కష్టమవుతుందన్నారు. కాబట్టి వచ్చే వానాకాలం నుండి వ్యవసాయ భూమి ఉన్న వారు ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయం భూమి లేని వారు ఇళ్లల్లో పెరటి తోటలు సాగు చేయాలన్నారు. సాగులో పలు సహజ సిద్ద పద్ధతులపై వివరించారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. మన నేలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సర్వాయి పాపన్న



**శంకర్‌పల్లి: ఏప్రిల్ 02: (మన సాక్షి):**

గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని సట్టగల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురష్కరించుకొని బుధవారం శంకరపల్లి మున్సిపల్ పరిధిలో గల కల్లు దుకాణం ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం



**కంగ్టి, ఏప్రిల్ 02, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో ఎంపీడీవో సత్తయ్య కు మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీ కార్యదర్శిలు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో గ్రామపంచాయతీలలో నిధుల కొరత వలన ఏప్రిల్ ఒకటి నుంచి ఆర్థిక పరమైన పనులను మీనాయించి, మిగతా ఆర్థిక భారం లేని పనులు చేస్తామని ఎంపీడీవో కు వినతిపత్రం అందించారు. ట్రెజరీలో గత కొన్ని నెలల నుంచి తమ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, ఒక్కొక్క కార్యదర్శి సుమారు రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు ఖర్చు చేశామన్నారు. మా బిల్లులు త్వరగా అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ను విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుభాష్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# వైభవంగా దిగువ బండే మ్మ అమ్మవారి రథోత్సవం

**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం కాప్పల్లె పంచాయతీ గజ్జలవారి పల్లె గ్రామం లో వెలిసిన దిగువ బండెమ్మ అమ్మవారి రథోత్సవ కార్యక్రమం బుదవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.దిగువ బండెమ్మ కు గ్రామస్థులు మహిళలు ఒక్కపొద్దులతో దీపాలు మోసి మొక్కులు చెల్లించుకున్నారు అమ్మవారిని పలు రకాల పుష్పలతో అలంకరణ చేసి రథంలో ఉంచి పురవీదుల్లో ఊరేగింపు జరిగింది.భక్తులు అమ్మ వారికి మంగళహారతులు పట్టి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు రథోత్సవం తిలకించడానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.కోవా కృష్ణమూర్థి వారి కుటుంబ సభ్యులు రథోత్సవం ను తిలకించడానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు, కార్యానిర్వాహుకులు అశేష భక్తజనం పాల్గొన్నారు.అలాగే చెంబకూరు గ్రామానికి చెందిన బ్రాహ్మణులను, క్షత్రియులను,రెడ్లను గ్రామ పెద్దలను ఘన సన్మానించడం జరిగింది.

# యూనివర్సిటీ భూముల అమ్మకాలను విరమించుకోవాలి



**నడిగూడెం,ఏప్రిల్ 02,మన సాక్షి:**

హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరుతూ నడిగూడెం మండల కేంద్రం లో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని అక్రమంగా అమ్మకానికి పెట్టిందని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. దొంగచాటుగా రాత్రికి రాత్రి జేసీబీ లతో అటవీ సంపద ను నాశనం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరానికి ఆక్సీజన్ అందించే అటవీ సంపద ను, అక్కడ ఉన్న వన్యప్రానులను కాపాడాలి అన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మకాల నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, పోరాడుతున్న విద్యార్థి సంగం,నాయకుల అక్రమ అరెస్ట్ లు సరైనది కాదని అన్నారు. యూనివర్సిటీ భూముల అమ్మకాలను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం నియంత పోకడలు మాని,ఆ భూములను యూనివర్సిటీ అభివృద్ధి కి కేటాయించాలని,అందుకు సీపీఎం పోరాటాలు నిర్వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ఏనుగు వీరాంజనేయులు,జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, సంపత్ పిచ్చయ్య, శాఖ కార్యదర్శులు అనంతల కృష్ణయ్య, బొడ్డు సత్యనారాయణ, కొరట్ల సాయి, సంపత్ వీరబాబు, రామయ్య, గోపి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ఆకస్మికంగా వైద్య సబ్ సెంటర్ తనిఖీ



**చింతపల్లి,ఏప్రిల్ 02,మన సాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల (మాల్ )వెంకటేశ్వర నగర్ లో ని ఆరోగ్య వైద్య సబ్ సెంటర్ ను నల్లగొండ జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సబ్ సెంటర్లో వ్యాక్సిన్లు మందులు సరిగా సరఫరా అవుతున్నాయా లేదా అని ఏఎన్ఎం ను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు నిలువ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించాలన్నారు. వీరి వెంట వీటి నగర్ పిహెచ్ సి డాక్టర్ వంశీకృష్ణ, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# నేడే ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

**చింతపల్లి. ఏప్రిల్ 2 మన సాక్షి.**

చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ సమీపంలో హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి వెంట నెలకొని ఉన్న శ్రీ వనం మైసమ్మ అమ్మవారి దేవస్థాన ఆలయ ప్రాంగణంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధగొని కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. గత 100 సంవత్సరాల క్రితం గ్రామ పెద్దలు ఈ అమ్మవారి దేవస్థానాన్ని నెలకొల్పారు. వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాల సందర్భంగా దాతల సహకారంతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం వేలాది మంది భక్తుల నడుమ వేదమంత్రోచ్ఛరణలతో ప్రతిష్టించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. గత రెండు రోజుల నుండి ఆలయ ప్రాంగణంలో వివిధ పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రముఖులు రానున్న సందర్భంగా చింతపల్లి ఎస్ఐబి యాదయ్య ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో తగిన బందోబస్తు ను ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారి దేవాలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో సకల సౌకర్యాలు సమకూర్చారు. వేలాదిమంది భక్తులు హాజరై ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకోవాలని ఆలయ కమిటీ నిర్వాహకులు సభ్యులు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.



# గంగా దేవమ్మ సహకారంతో పాడిపంటలు పండిస్తాం

**అర్వపల్లి ఏప్రిల్ 2 మన సాక్షి**



గంగాదేవి ఆశీస్సులతో తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు పాడిపంటలు పండిస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెంలో గంగాదేవి ఆలయాన్ని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్, మత్స్య కార్మికుల ఆధ్వర్యంలో దేవాలయ నిర్మాణాన్ని అంగరంగ వైభవంగా నిర్మించినట్లు తెలిపారు. ఈరోజు బోనాలు పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ళి ముదిరాజుల కులదైవం గంగా దేవమ్మ ఆశీస్సులతో అందరి ప్రజలు సుఖంగా ఉండాలని ప్రార్థన చేసినట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మధుకర్ రెడ్డి, కుంట్ల సురేందర్ రెడ్డి భైరబోయిన మహారాజు ముదిరాజ్, మత్స్య సహకార సొసైటీ చైర్మన్, మామిడి విజయ్ కుమార్ ముదిరాజ్, జర్నలిస్టుల ఫోరం సెక్రెటరీ చింతల సురేష్ ముదిరాజ్, సురు సైదులు, చింతల సైదులు ముదిరాజ్, నరేష్, చింతల వీరయ్య, రాజు, గీస భద్రయ్య, సత్తయ్య, చింతల రాజు, సురేష్ పాల్గొన్నారు. గ్రామ %శీ% నుండి బోనాలతో ఊరేగింపుగా ముదిరాజు సొసైటీ సభ్యులు తనకు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు, అదేవిధంగా ముదిరాజ్ యువజన సంఘం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. గంగాదేవి అమ్మ గారిదేవాలయ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.

# 1.24 లక్షల లబ్దిదారులకి 2500 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట,ఏప్రిల్ 02,మన సాక్షి:**

ప్రతి ఒక్కరు రోజు సన్నబియ్యం తినాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రతి ఒక్కరికి 6 కేజీల ఉచితంగా సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 610 రేషన్ దుకాణాలలో రెండు రోజులలో 1.24 లక్షల మంది లబ్ధిదారులకి 2500 మెట్రిక్ టన్నుల పంపిణి చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణం లోని రేషన్ షాప్ నెం :14 ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ లబ్ధిదారులతో బియ్యం నాణ్యత బాగుందా అని అడగగా గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం తినేవిధంగాలేవని ఇప్పుడు ఇస్తున్న సన్నబియ్యం నాణ్యతతోపాటు ప్రతి ఒక్కరు తినేలా చాలా బాగున్నాయని కలెక్టర్ తో సంతోషం గా చెప్పారు. తదుపరి రేషన్ షాప్ లో ఉన్న స్టాక్, బియ్యం నాణ్యత అలాగే ఈ పాస్ మిషన్ లో జరుగుతున్న లావాదేవీలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డి టి నాగలక్ష్మి, రేషన్ డీలర్ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# హెూరాహెూరీగా కుస్తీ పోటీలు



**కంగ్టి, ఏప్రిల్ 02, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని బాన్సువాడ గ్రామంలో బారడి పోచమ్మ జాతర మహెూత్సవ సందర్భంగా బుధవారం పెద్దల సమక్షంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. మండలంతో పాటు ఇతర జిల్లాలు పోరుగు రాష్ట్రాల నుంచి మలయోధులు పోటీలో తలపడ్డారు. ఆఖరు కుస్తీ పోటీలో తలపడ్డ మలయోధుడు దత్తు విజేత నిలువగా 5 తులాల వెండి కడియం బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్ ప్రయాణం... ప్రమాదాకారం

## ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**




రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూర్యపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాహన చోదకులకు రాంగ్ రూట్ ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్ఐ తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. గత పది రోజుల్లో రాంగ్ ప్రయాణం చేసిన 150 మంది వాహన చోదకులకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు.

# శిగ యాదమ్మ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

**అర్వపల్లి ఏప్రిల్ 2 మన సాక్షి**



ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లోని వస్తువులు, నగదు, సామాన్లు కాలిపోవడం చాలా దురదృష్టకరమని మండల పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో వి బి కే, సంగ బంధం అధ్యక్షురాలు, శిగా యాదమ్మ, ఇంటిలో సిలిండర్ పేలి ఆస్తి నష్టం జరగడంతో బుధవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదమ్మ కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మందడి పూర్ణచంద్రారెడ్డి, రాచకొండ వీరభద్రం, వెంకటాద్రి, రాముడి సైదిరెడ్డి, కుదురుపాక ఉదయ్, సైదులు, గోనెగంటి వీరన్న, బ్రహ్మచారి, పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతీ యువకులకు మేఘా జాబ్ మేళా

**చింతపల్లి. ఏప్రిల్ 2 మన సాక్షి.**

నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడుతుందని చింతపల్లి ఎస్ఐ బి యాదయ్య పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని పదవ తరగతి పాసై ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. వందకు పైగా ప్రైవేట్ కంపెనీలు 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని వారు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని యువతకు సూచించారు. ఈ ఉద్యోగాల కోసం కనీస విద్యార్హత పదవ తరగతి పాసై ఉండి వారి యొక్క వివరాలను పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. యువత ఖాళీగా ఉండి చెడు ధోరణి వైపు వెళ్లకుండా సమాజంలో ఆర్థికంగా ఎదగడానికి ఈ అవకాశం కల్పించినట్లు వారు వివరించారు. జాబ్ లో సెలెక్ట్ అయిన వారికి వెంటనే అపాయింట్మెంట్ లెటర్ అందించబడుతుందన్నారు. పూర్తి వివరాల కోసం చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై8712 760230,8712675858, నెంబర్లకు ఫోన్ ఫోన్ ద్వారా పూర్తి సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. మండలంలోని నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని కోరారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా



**అర్వపల్లి ఏప్రిల్ 2 మన సాక్షి**

తుంగతుర్తి నియోజకవర్గం లోని ప్రతి మారుమూల గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెంలో కోటి రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కాలుకు మట్టి అంటకుండా రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నియోజకవర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే కావడంతో తన సొంత నియోజకవర్గానికి అభివృద్ధికి బాట లు వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట్ల సురేందర్ రెడ్డి,గుడిపల్లి మధుకర్ రెడ్డి, వేల్పుల రమేష్, దాసరి సోమయ్య, నర్సింగా వెంకటేశ్వర్లు, భైరబోయిన మహారాజు, సైదులు ముదిరాజ్, జలంధర్, కృష్ణమూర్తి, మల్లయ్య, పాల్గొన్నారు

# అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ బసవన్న కట్టలో అక్రమ మద్యం అమ్మకాలు చేస్తున్న వెంకటరమణారెడ్డిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి ఎనిమిది వందల విలువ గల 20 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై రవికుమార్ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని అన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చమర్తి జగన్మోహన్ రాజుకి ఘన సత్కారం

**రామసముద్రం,ఏప్రిల్ 02,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా స్థానిక న్యాయస్థానాల సముదాయల అవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు హనుమంత నాయుడు, మాజీ అధ్యక్షులు కొండూరు శరత్ కుమార్ రాజులు బుధవారం అన్నమయ్య జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బార్అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత నాయుడు, మాజీ అధ్యక్షులు కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ కోర్టు కాంప్లెక్స్,బార్ అసోసియేషన్ సొంతభవనాలకు రెవెన్యూ శాఖ అడ్డుపడుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బార్ అసోసియేషన్ సొంత భవనాలకు కృషి చేయాలని కోరారు. న్యాయవాదులకు ఇంటి స్థలాలు మంజూరు చేయించి న్యాయవాదుల కాలనీకి కృషి చేయాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జగన్మోహన్ రాజు స్థానిక బార్ అసోసియేషన్,కోర్టు భవనాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలను మోసం చేయడమే లక్ష్యంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు



**రామసముద్రం,ఏప్రిల్ 02,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా వక్ఫ్ బిల్లుకు ఎన్డీఏ భాగస్వామ్య మైన టిడిపి, జనసేన పపార్టీలు మద్దతు ఇవ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్టే అవుతుందని, ఎన్నికల ముందు సిఎం చంద్రబాబునాయుడు ముస్లింలకు ఇచ్చిన హామీ మేరకు వక్ఫ్ ఆస్తుల రక్షణ కొరకు పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని యావత్తూ ముస్లిం సమాజం కోరుతోందని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎస్.రెడ్డీ సాహెబ్ మీడియాతో మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీలు వక్ఫ్ సవరణ చట్టం 2024 ను పార్లమెంటు ఇరుసభలలో ఇప్పటికైనా వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని ముస్లింలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ముస్లింల తీవ్ర వ్యతిరేకత టిడిపి, జనసేన ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ముస్లింల ఆర్థిక స్థితిగతులపై దెబ్బ కొట్టడానికే వక్ఫ్ బిల్లు తీసుకుని వచ్చారని బిజెపి పైన విమర్శలు గుప్పించారు. ఒక వైపు బిజెపి వారు ముస్లింల పైన ప్రేమ కురిపిస్తూనే మరోవైపు తీవ్ర కక్షసాధింపు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ పౌరులుగా వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఓటు రాజకీయల కోసం ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల మధ్య అలజడి సృష్టించి, సామరస్యం లేకుండా చేస్తూ బిజెపి పాలన సాగిస్తోందని అన్నారు. ఈ బిల్లుకు టిడిపి, జనసేన మద్దతు ఇస్తే రాబోయే రోజుల్లో ముస్లిం సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్కే.బాషా, మహమ్మద్ పీర్ పాల్గొన్నారు.

# రెండవ రోజు ఘనంగా అమ్మవారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు

**చింతపల్లి. ఏప్రిల్ 2 మన సాక్షి.**



చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో నెలకొని ఉన్న శ్రీ వనం మైసమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. దాతల సహకారంతో దినదిన అభివృద్ధి చెందుతున్న ఈ దేవాలయం హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై నెలకొని ఉండడంతో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోని వాహనదారులు ప్రయాణికులు వెళ్తుంటారు. గత 100 సంవత్సరాల క్రితం గ్రామ పెద్దలు నెలకొల్పిన ఈ అమ్మవారి దేవాలయం దాతల సహకారంతో దిన దిన అభివృద్ధి చెందుతుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం అమ్మవారి దేవాలయ ప్రాంగణం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు శ్రీకారం చుట్టారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యవచనం దేవత ఆహ్వానం, కలశ స్థాపన అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమం జలాధివాసం ధాన్యశ య, ఆదివాసం ప్రదోష పూజ వేద స్వస్తి కార్యక్రమాలను నిర్వహించారు. 3వ తారీకు గురువారం వేలాది మంది భక్తుల నడుమ శ్రీ వనం మైసమ్మ అమ్మవారికి పంచామృతములతో అభిషేకం నిర్వహించి ప్రాతకాల పూజ దేవతా హెూమం, 9:30 నిమిషములకు వేద పండితులచే మంత్రోచ్ఛరణలతో ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం పోతురాజు స్థాపన, బలిదానం, పూర్ణాహుతి, కలశమార్జన మహా నివేదన, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రముఖులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి దీవెనలు పొందాలని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధ గొని కృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్య గౌడ్, కొండూరు రాజేష్,మాజీ ఎంపిటిసి దొంతగోని శేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ పిట్టల దుర్గయ్య, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ దుబ్బాకుల మదర్,కాసోజు ప్రేమానంద చారి, కొప్పుల చిన్న యాదయ్య, మోగతాల జంగయ్య గౌడ్, యువజన సంఘ నాయకులు %దీశ్రీఖషెఎవతీతీఎ% శేఖర్ గౌడ్, సిద్ధగోని ముత్యాలు గౌడ్, పడకండి రాజు గౌడ్, ఊకోండి యాదగిరి గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**తిరుమలగిరి (సాగర్) : ఏప్రిల్02 మనసాక్షి.:**



రోడ్డు భద్రత పై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై వీరశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించరాదని డ్రైవర్లకు సూచించారు. అతివేగంగా ఆటోలను నడుపుతుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి పడుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లు అందరూ కూడా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ఆటోలకు సంబంధించిన లైసెన్సులు ఇన్సూరెన్సులు ఇతర పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిచో అటువంటి వాటిని సీజ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభం



**తిరుమలగిరి( సాగర్ ) ఏప్రిల్02 మనసాక్షి :**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని బుధవారం మండలంలో ఘనంగా ప్రారంభించారు. గత నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హుజూర్నగర్ లో ఉగాది పండుగ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందె. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సన్న బియ్యం కార్యక్రమం అనునిత్యం కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటక లింగారెడ్డి హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శాగం పెద్దిరెడ్డి మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ ఆలయ అర్చకులు చిలకమర్రి మురళీధర్చార్యులు మార్కెట్ డైరెక్టర్లు మంగమ్మ పాండు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# హెచ్.సి.యు భూముల వేలాన్ని ఆపాలని రాస్తారోకో



**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థుల మీద, సిపిఎం నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టింది. విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నె మ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, వీరబోయిన రవి, పులుసు సత్యం, సిపిఎం పార్టీ పట్టణ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, సిపిఎం పార్టీ రూరల్ మండలం కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు మేకన బోయిన సైదమ్మ, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గుండాల పుల్లయ్య, పందిరి సత్యనారాయణరెడ్డి, నారాయణ వీరారెడ్డి, వట్టె ఎర్రయ్య, దోరేపల్లి రఘు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార భాధితురాలు కు న్యాయం చేయాలి.

బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్.

**శాలిగౌరారం ఏప్రిల్ 2 మనసాక్షి**



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని ఊర్కొండ లో వివాహిత పై జరిగిన దారుణమైన అత్యాచారాన్ని బి ఎస్ పి తీవ్రంగా ఖండిస్తోందని బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్ అన్నారు.బుధవారం అయన శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ దైవ దర్శనానికి వెళ్లిన మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందుతులందరికీ కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం లో అధికారులు మరింత వేగవంతమైన సమగ్ర దర్యాప్తు చేయట్టాలన్నారు.భాదిత మహిళకు తగిన న్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో వేముల లక్ష్మణ్, రజిత, బొడ్డు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాట్లాడే అర్హత బిజెపి,బిఆర్ఎస్ లకి లేదు

**సూర్యాపేట ఏప్రిల్ 02 మనసాక్షి**

రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో దేశ రక్షణావసరాల పేరుతో విధ్వంసానికి గురికాబోతున్న వికారాబాద్ జిల్లా దామగుండం అడవులను పరిశ్రమల పేరుతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తో కూడుకున్న కంచ గచ్చిబౌలి అడవులను విధ్వంసం చేయకుండా పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ డిమాండ్ చేశారు. హెచ్ సి యూ భూములు ప్రైవేట్ వ్యక్తుల పరం కాకుండా కాపాడిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము అది ప్రభుత్వ బాధ్యత ఒక బిల్లి రావు మాత్రమే కాదు మై హోమ్ , రామేశ్వర్ రావ్ ఇతర నాయకులు చేసిన అన్ని ఆక్రమణల నుండి ప్రభుత్వ బూములను రక్షించాలని ఆయన కోరారు .కంచగచిబౌలి ప్రాంతం లో వన్య ప్రాణులను కాపాడాలని కోరారు.దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అడవులను ధ్వంసం చేసిన పార్టీలు ఈరోజు తమ రాజకీయ క్రీడలను కొనసాగిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టే చర్చలు, చర్యలు చేపడుతున్నారని ఇది సరైనది కాదని ఆయన హితవు పలికారు. అడవులరక్షణ, వణ్యప్రాణుల, రక్షణ ప్రభుత్వ భూములరక్షణ గూర్చి మాట్లాడే అర్హత బీజెపీ, బిఆర్ఎస్.లకు లేదు అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో పాలనలో

వున్నవారు పార్కులను అడవులను కాపాడాలని అన్నారు. హైదరాబాద్

సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మిన భూములను అన్నింటిని వాస్తవాలను నిగ్గుతేల్చి డి మార్కెట్ చేసి రెవెన్యూ రికార్డులను చట్టబద్ధత చేయడం ఒక పని అయితే దాని ఆనుకో ఆనుకొని ఉన్నటువంటి అడవి కాపాడుట మరొక పని అని ఈ రెండింటిని సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలని ఆయన కోరారు.

# రాజేశ్వర్ కు ఉగాది పురస్కారం..

**నిజామాబాద్ జిల్లా: భీంగల్ఏప్రిల్ 02 : మన సాక్షి**



శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రం సమీపాన హైదరాబాద్ మార్గంలో గల బోర్గాం(పి) గ్రామానికి చెందిన శ్రీ శృంగేరి శారదాపీఠ అనుబంధము గల శ్రీ లక్ష్మీ గణపతి మహాలయములో మంగళవారం రాత్రి ఆధ్యాత్మిక కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు భీంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ కవి సమ్మేళనంలో పాల్గొని "యుగయుగాల ఉగాది" కవితా శీర్షికన తమ కవితను పఠించి సభికులను అలరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ కంకణాల రాజేశ్వర్ కు శాలువా కప్పి ఆత్మీయ జ్ఞాపికను బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టి. అరుణ్ కుమార్ శర్మ, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, చింతల శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ కవులు డాక్టర్ బలాష్ట్ మల్లేష్, కె.వి.రమణాచారి, పాత్రికేయ కవులు బట్టు శ్రీధర్ రాజు, జనగామ చంద్రశేఖర్ శర్మ, తొగర్ల సురేష్, చిలుక అరుంధతి, ఇప్పకాయల సుదర్శన్, రివర్స్ గేర్ నవీన్, పురం సుధాంష్ 50 మంది కవులు, కవయిత్రులు ప్రభృతులు పాల్గొన్నారు.



# సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం

**తిరుమలగిరి (సాగర్) : ఏప్రిల్ 02 మనసాక్షి:**

సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా శాగం నాగిరెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ మేరకు ఆలయంలో నూతనంగా ఎన్నుకోబడిన దేవస్థాన కమిటీ సభ్యుల చేత దేవదాయ శాఖ ఈవో సమక్షంలో.. ఇన్స్పెక్టర్ వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని సన్మానించారు.చైర్మన్ నాగిరెడ్డి తో పాటు దేవస్థానం కమిటీ డైరెక్టర్లు గా నల్లబోతు సైదులు,చిక్కం సోమిరెడ్డి,అనుముల సాలయ్య, పిట్టల చంద్రమ్మ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మాజీ ఎంపిపి భగవాన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శాగం పెద్దిరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాగం మంగమ్మ,పాండు నాయక్, ఆలయ అర్చకులు చిలకమర్రి మురళీధరచార్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హెచ్సీయూ భూములు అమ్మడం దుర్మార్గం

**కంగ్టి, ఏప్రిల్ 02, మన సాక్షి :-**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వివరిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్ముకోవడం దుర్మార్గమని మండల యూత్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ కురుమ విమర్శించారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ కురుమ మాట్లాడుతూ... హెచ్సియూ భూములు అమ్మరాదని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే భూములు విక్రయించే కార్యక్రమాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.దీనిపై ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు లాటిచార్జ్ జరపడంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు నవనాథ్ పటేల్, మంగేష్ పటేల్, అభిషేక్, మహేష్క్ లాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులతో ఎస్సై సమీక్షా సమావేశం

**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ మహిళా పోలీసులకు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. రవికుమార్ మాట్లాడుతూ చట్టాలపై ప్రజలకి అవగాహనా కల్పిస్తూ గ్రామాల్లో జరిగే అవాంఛనీయా సంఘటనలు సమాచారం, నాటుసారా పేకాట స్థావారాలను గుర్తించాలని ఆయన అన్నారు. మహిళా పోలీసులు గ్రామ స్థాయిలో జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం లో ఎస్సై రవికుమార్,ఏ ఎస్సై హిమాచలపతి, పోలీస్ సిబ్బంది మహిళా పోలీస్ లు పాల్గొన్నారు.

# 12 బెటాలియన్ వద్ద జగిని టెక్స్ టైల్స్ చలివేంద్రం ప్రారంభం..

**నల్లగొండ, ఏప్రిల్ 2 ,మన సాక్షి.**



జగిని టెక్స్ టైల్స్ , జగిని దంత వైద్య శాల సంయుక్తగా ఏర్పాటు చేసినచలివేం ద్రాన్ని బుధవారం12 వ బె టాలియన్ ప్రాంగణం నందు కమాండెంట్ వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగాకమాండెంట్ వీరయ్య మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల,మా బెటాలియన్ ప్రాంగణం లో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయటం కూడా వారి సేవల గురించి హర్షం వ్యక్తపరుస్తు అభినందనించారు...జగిని టెక్స్ టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళలో పదకొండు చలివేంద్రంలు నిర్వహిస్తున్నమని ఇతర సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.మా జగిని దంత వైద్య శాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తునమని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్.వెంకన్న నర్సింగ్, మరియు ఆంజనేయ రెడ్డి, ఆర్ ఐ లు కృష్ణ అర్జున్ రావు,రాజు,యుగంధర్,ప్రవీణ్, ఆర్ఎస్ఐ లు,నాగరాజు,కృష్ణ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలు.

**దామరచర్ల ఏప్రిల్ 2 మనసాక్షి.**



నల్లగొండ జిల్లాదామరచర్ల మండలంలోని దుబ్బ తండాకు చెందిన అన్నదమ్ముల పిల్లలు గవర్నమెంట్ ఉద్యోగాలు సంపాదించడంతో తల్లిదండ్రులతోపాటుతండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే రాము లక్ష్మణ్ చిన్న సక్రు అన్నదమ్ములు రాము పెద్ద కుమారుడు తేజవత్ నేతాజీ నాయక్ 2002లో రైల్వే స్టేషన్ మాస్టర్ గా ఉద్యోగం సంపాదించారు. తర్వాత చిన్న సక్రు కూతురు రమాబాయి 2004లో ఇంటర్మీడియట్ జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సంపాదించగ ఇక ప్రస్తుతం విడుదలైన గ్రూపు 1- 2025 పరీక్షల్లో లక్ష్మణ్ పెద్ద కుమారుడు అశోక్ డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం సంపాదించడంతో కుటుంబ సభ్యులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేదింటి పిల్లలు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించినందుకు తండావాసులు నాయకులు అభినందనలు తెలియజేశారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ,ఏప్రిల్ 02, మన సాక్షి:**

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5న శనివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకుల మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కనీసం పదవ తరగతి/ ఇంటర్/డిప్లమా/ఫార్మసీ/డిగ్రీ/ ఇంజనీరింగ్/పీజీ స్థాయి విద్యార్థులు వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు వారు మీ యొక్క వివరాలను మీకు అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు చేసుకోవాలన్నారు.ఇట్టి జాబ్ మేళా లో వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని తెలిపారు. జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13000/- రూపాయలు ఇవ్వబడునున్నారు.ఈ యొక్క అద్భుత అవకాశం నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే ఫైర్

**గుర్రంపోడు, ఏప్రిల్ 2 మనసాక్షి :**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 మాసాలు అయింది.మాది ప్రజా పాలన అంటూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది కానీ ఇది ప్రజాపాలన కాదు..నయవంచక పాలన, ప్రజా వ్యతిరేక పాలన, మోసపూరిత పాలన, అసమర్ధ పాలన, అవివేకుల పాలన గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ప్రభుత్వం పూర్తిగా అమలు చేసిన దాఖలాలు లేవు గత ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఇప్పటివరకు ఒకటి అర, 420 గ్యారంటీలను అమలు చేసిన దాఖలాలు లేవు.మహిళలకు ఫ్రీ బస్సు మినహా ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయడం లేదు. నిన్న బడ్జెట్ సమావేశాల్లో శాసనమండలిలో మా ఎమ్మెల్సీ సభ్యురాలు కవితక్క మహిళలకు తులం బంగారం ఇస్తామన్నారు. గుంపు మేస్త్రి రాష్ట్రాన్ని పరిపాలించలేడనేది ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమైంది.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, కామర్ల రాములు, నగేష్, దోటి గణేష్, వెంకన్న, సురేందర్, వెలుగు శంకర్, బాలరాజు, చంటి, లింగయ్య, గిరి, మహేందర్, సిరాజ్, గిరి, బాషా, రామారావు, నాగేశ్వర్ రావు, చంద్రయ్య, జహీర్, సైదిరెడ్డి, సైదులు, నరేష్, కర్ణాకర్, వెంకన్న, నాగరాజు, యాదయ్య, చిరంజీవి గుర్రంపోడ్ మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అపరిశుభ్రమైన నీటిలో బోటీని కడిగిన వ్యక్తికి జరిమానా..!

**హుజూర్‌నగర్, ఏప్రిల్ -02(మనసాక్షి):-**



హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలో మాధవరాయన్ గూడెం గ్రామానికి చెందిన మోదాల సైదులు గత రెండు రోజుల క్రితం ఎన్ఎస్పి కెనాల్ లో మటన్ బోటీని అపరిశుభ్రమైన నీటితో కడుగుతూ కనిపించారు. ఈ సంఘటనను కొంతమంది వీడియో తీసి సోషల్ మీడియా పై పోస్ట్ చేయడంతో వీడియో వైరల్ అయ్యింది.సోషల్ మీడియా లో ఈ విషయం చర్చనీయాంశంగా మారిన తరువాత, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, ఈ చర్యకు ప్రతికారంగా మోదాల సైదులకు 2000 రూపాయల జరిమానా విధించారు

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# రెండవ రోజు ఘనంగా అమ్మవారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు..

**చింతపల్లి. ఏప్రిల్ 2 మన సాక్షి.**



చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో నెలకొని ఉన్న శ్రీ వనం మైసమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. దాతల సహకారంతో దినదిన అభివృద్ధి చెందుతున్న ఈ దేవాలయం హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై నెలకొని ఉండడంతో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోని వాహనదారులు ప్రయాణికులు వెళ్తుంటారు. గత 100 సంవత్సరాల క్రితం గ్రామ పెద్దలు నెలకొల్పిన ఈ అమ్మవారి దేవాలయం దాతల సహకారంతో దిన దిన అభివృద్ధి చెందుతుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం అమ్మవారి దేవాలయ ప్రాంగణం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు శ్రీకారం చుట్టారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యవచనం దేవత ఆహ్వానం, కలశ స్థాపన అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం జలాధివాసం ధాన్యశ య, ఆదివాసం ప్రదోష పూజ వేద స్వస్తి కార్యక్రమాలను నిర్వహించారు. 3వ తారీకు గురువారం వేలాది మంది భక్తుల నడుమ శ్రీ వనం మైసమ్మ అమ్మవారికి పంచామృతములతో అభిషేకం నిర్వహించి ప్రాతకాల పూజ దేవతా హోమం, 9:30 నిమిషములకు వేద పండితులచే మంత్రోచ్ఛరణలతో ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం పోతురాజు స్థాపన, బలిదానం, పూర్ణాహుతి, కలశమార్జన మహా నివేదన, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రముఖులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి దీవెనలు పొందాలని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధ గొని కృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్య గౌడ్, కొండూరు రాజేష్,మాజీ ఎంపిటిసి దొంతగోని శేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ పిట్టల దుర్గయ్య, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ దుబ్బాకుల మదర్,కాసోజు ప్రేమానంద చారి, కొప్పుల చిన్న యాదయ్య, మోగతాల జంగయ్య గౌడ్, యువజన సంఘ నాయకులు %దీశ్రీఖఎఎవతీతీఎ% శేఖర్ గౌడ్, సిద్దగోని ముత్యాలు గౌడ్, పడకండి రాజు గౌడ్, ఊకోండి యాదగిరి గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.ఒకరికి గాయాలు

**రామసముద్రం,ఏప్రిల్2,మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం,కాప్పల్లి గ్రామ పంచాయతీ, గజ్జలవారిపల్లి సమీపంలో బుధవారం కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో చంబకూరుకు చెందిన ద్విచక్ర వాహనదారుడు మునివెంకటప్ప తీవ్రంగా గాయపడ్డారు . మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు

# ముస్లింలను మోసం చేయడమే లక్ష్యంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు

**రామసముద్రం,ఏప్రిల్ 02,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా వక్ఫ్ బిల్లుకు ఎన్డీఏ భాగస్వామ్య మైన టిడిపి, జనసేన పపార్టీలు మద్దతు ఇవ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్టే అవుతుందని, ఎన్నికల ముందు సిఎం చంద్రబాబునాయుడు ముస్లింలకు ఇచ్చిన హామీ మేరకు వక్ఫ్ ఆస్తుల రక్షణ కొరకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని యావత్తూ ముస్లిం సమాజం కోరుతోందని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎస్.రెడ్డీ సాహెబ్ మీడియాతో మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీలు వక్ఫ్ సవరణ చట్టం 2024 ను పార్లమెంటు ఇరుసభలలో ఇప్పటికైనా వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని ముస్లింలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ముస్లింల తీవ్ర వ్యతిరేకత టిడిపి, జనసేన ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ముస్లింల ఆర్థిక స్థితిగతులపై దెబ్బ కొట్టడానికే వక్ఫ్ బిల్లు తీసుకుని వచ్చారని బిజెపి పైన విమర్శలు గుప్పించారు. ఒక వైపు బిజెపి వారు ముస్లింల పైన ప్రేమ కురిపిస్తూనే మరోవైపు తీవ్ర కక్షసాధింపు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ పౌరులుగా వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఓటు రాజకీయల కోసం ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల మధ్య అలజడి సృష్టించి, సామరస్యం లేకుండా చేస్తూ బిజెపి పాలన సాగిస్తోందని అన్నారు. ఈ బిల్లుకు టిడిపి, జనసేన మద్దతు ఇస్తే రాబోయే రోజుల్లో ముస్లిం సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్కే.బాషా, మహమ్మద్ పీర్ పాల్గొన్నారు.

# లాభాల బాటలో డిసిసి బ్యాంక్

**నల్లగొండ, ఏప్రిల్ 2, మన సాక్షి.**



2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను డిసిసి బ్యాంకు 2850. 81 కోట్ల వ్యాపారం చేసి 42.31 కోట్ల లాభాలను ఆర్జించినట్లు డిసిసి బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు బుధవారం డిసిసి బ్యాంకులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం 30 కోట్లు ఆర్జించగాఈ ఆర్థిక సంవత్సరం అదనంగా 12.31 కోట్ల లాభాలను సాధించినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2300 కోట్ల వ్యాపారం చేయగా ఈ సంవత్సరం 550.81 కోట్లు అదనంగా కలుపుకొని 2850.81 రూపాయల వ్యాపారం చేసిలాభాలను ఆర్జించినట్లు తెలిపారు. అదే విధంగా ఎన్ పి ఏ ఒకటి.85% నుండి 1.38 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈఆర్థిక సంవత్సరంలో అధిక లాభాలు వ్యాపార అభివృద్ధి సాధించడం బ్యాంకు ఉద్యోగుల సిబ్బంది కృషివలనని ఆయన వారిని అభినందించారు .అలాగే సహకార లక్ష్మి సహకార సమృద్ధి స్కీముల ద్వారా 100 కోట్ల డిపాజిట్లను సేకరించామని తెలిపారు. అలాగే క్రాప్ లోను లక్ష రూపాయల నుండి 1,50,000 కు పెంచి 614 కోట్ల రూపాయల పంట రుణాలు ఇచ్చామన్నారు. అలాగే బంగారు రుణాల పరిమితిని కూడా పెంచామని సుమారు 295. 56 కోట్ల నికర వ్యాపారం చేశామన్నారు .మార్ట్ గేజ్ ద్వారా 35 లక్షల వరకు భూతానకపై గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నూతన ఇంటి నిర్మాణాలకు రుణాలు ఇచ్చామన్నారు. గొర్రెలు నాటు కోళ్ల పెంపకానికి సబ్సిడీ స్కీమ్ ఎన్ఎల్ఎం ప్రారంభించామని గోడౌన్ల నిర్మాణానికి స్టోరేజ్ ప్రాజెక్టు పథకాన్ని కూడా ప్రారంభించామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం మిర్యాలగూడ టు శాలిగౌరా రం ,పెద్ద ఊర, మోతే, చిలుకూరు ,నాంపల్లి కొత్త బ్రాంచ్ల కొరకు ఆర్బిఐ కి పర్మిషన్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు .గతంలో నష్టాల్లో ఉన్న సొసైటీలు ఇప్పుడు లాభాల బాటలోకి రావడం జరిగిందని, అదేవిధంగా సంఘాల ద్వారా అన్ని రకాల రుణాలు ఇవ్వడం ఎరువులు అమ్మడం వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సేవలు అందించడం జరిగిందన్నారు. అలాగే 2025 26 సంవత్సరానికి ఇంతకంటే ఎక్కువ వ్యాపారం చేసి అధిక లాభాలు తీసుకువచ్చి బ్యాంకును వాణిజ్య బ్యాంకుల దీటుగా ముందుకు నడుపుతామన్నారు ఈ సమావేశంలో సీఈవో శంకర్రావు, జనరల్ మేనేజర్ నర్మదా ,డీజీఎం ఉపేందర్ రావు, ఏజీఎంలు వెంకటేశ్వర్లు, ఉదయశ్రీ ,కృష్ణ లత ,డైరెక్టర్లు సైదులు, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**



వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని అంజలీ స్కూల్ ఎదురుగా నిర్మల హాస్పిటల్ సమీపంలో సట్టు లక్ష్మీ జ్ఞాపకార్థం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు.నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.అనంతరం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రంను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తలమల్ల హసేన్, మట్టపల్లి సైదులు, వీరయ్య, మహేశ్వరి,చరణ్, మహేష్,జీవన్ ప్రసాద్,హరి ప్రసాద్, దయారత్నం, దేవయ్య, పురుషోత్తం, సైదమ్మ, పద్మ, శంకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాలపై పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నని స్ఫూర్తి గా తీసుకోవాలి......

**జిల్లా కలెక్టర్...తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**



సమాజంలోని అన్యాయాలపై ధైర్య సాహసాలతో విరోచితంగా పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఫోటోకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సాహసాలు, మొఘల్ పాలకులతో చేసిన పోరాటాలు , పోరాటం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఇప్పటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.అప్పటి రోజుల్లో రాజ్యం స్థాపించేవారు సమాజం లోని అన్యాయాలను, అణచివేతను తొలగించి, సమాజం లో అందరికి సమన్యాయం చేస్తానని ప్రజలలో నమ్మకం కల్పించేవారని అలాంటి నమ్మకం ప్రజలలో సర్దార్ సర్వాయి పాపన్న కల్పించి రాజ్యంలను స్థాపించి సమ సమాజ స్థాపన కోసం కృషి చేసారని, మొఘల్ రాజైనా ఔరాంగజేబ్ కి వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న విరోచితంగా పోరాడి ప్రజల మన్ననలు పొందారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ 10 మందికి సహాయం చేయాలని సమాజం లోని పేదరికం నిర్మూలించుటకై,సమాజం లో ప్రతి ఒక్కరికి సమానత్వం కల్పించుటకు అలాగే ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించాలని అన్నారు.ప్రస్తుత సమాజం లో పోటీ పడే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకి నైపుణ్యం తో కూడిన విద్యను భోధించి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ 4 శతబ్దాల క్రితమే మొగులులకి వ్యతిరేకంగా బహుజన సమాజం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న అడుగు జాడల్లో నడవాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్,లత, జగదీశ్వర్ రెడ్డి, కుల సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**శాలిగౌరారం ఏప్రిల్ 2 మనసాక్షి**

నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 5 న జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు శాలిగౌరారం ఎస్ ఐ డి. సైదులు తెలిపారు. శాలిగౌరారం మండలం లో ఇంటర్, డిగ్రీ, పీజీ,బీటెక్ చదివిన యువతీ యువకులందరకీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి ఉన్నవారు శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో ఈ నెల 4 తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పేర్లు నమోదు చేసుకున్నవారు 5 న ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి జిల్లా కేంద్రానికి తీసుక వెళ్ళనున్నట్లు ఎస్ ఐ తెలిపారు. మిగితా వివరాలకు 8712670178 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# పేదల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**అడవిదేవులపల్లి ఏప్రిల్ 02 మన సాక్షి:**



నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ధనిక అనే తేడా లేకుండా ఉండాలననే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు.గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,మా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులో పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు,రైతు బంధు,రైతు భరోసా,ఉచిత గ్యాస్ సిలిండర్ పేరుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాస్ అనే మరో అద్భుత పథకం తీసుకొచ్చిందని ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందే అర్హులకు ఆన్లైన్ చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడవు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని,అందువలన నిరుద్యోగ యువతీ యువకులకు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నీళ్లు నిధులు నియామకాలు అనేది ప్రభుత్వ లక్ష్యం అని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో భాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం గొప్ప కార్యక్రమం అని పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ప్రతి ఒక్క పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. అడవిదేవులపల్లి గ్రామం సత్రశాల కృష్ణానదిపై వంతెన ఏర్పాటు చేయించి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పంతో ప్రభుత్వ ఆశయ లక్ష్యం అని అన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు గడపగడపకు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, అడవిదేవులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలు నాయక్,

కాంగ్రెస్ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీను,

అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గోపగాని హనుమంతరావు,కాంగ్రెస్ నాయకులు బండి నరసింహారావు, బొడ్డుపల్లి నారాయణ,పిల్లి చిరంజీవి,మామిడి రామాంజనేయులు,పసుపులేటి శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శీలం వీరాంజనేయులు, కలకొండ బిక్షం, పెద్దింటి రామ్మూర్తి,గొడుగు హనుమయ్య,కుర్ర అశోక్ కలకొండ హరీష్, అన్నబోయిన మల్లికార్జున్,ఇండ్ల నాగయ్య,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు రేషన్ డీలర్లు,ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి..

**శాలిగౌరారం ఏప్రిల్ 2 మనసాక్షి**



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొని వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ రైతలు నాణ్యమైన ధాన్యం ను దళారులకు విక్రయించకుండా మార్కెట్ కు తీసుక వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. చివరి గింజ వరకు రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దేశం లో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్టంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు.ఈ కార్యక్రమం లో నల్గొండ ఆర్ డి ఓ యానాల అశోక్ రెడ్డి,తహసీల్దార్ పి. యాదగిరి, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి,శాలిగౌరారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నరిగే నర్సింహా, సింగల్ విండో ఛైర్మెన్ తాళ్లూరి మురళి,పి ఏ సి ఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు,మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనానాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,సింగల్ విండో వైస్ ఛైర్మెన్ సీఎం రెడ్డి,మండల వ్యవసాయధికారి సౌమ్య శృతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గైగుళ్ల అవిలయ్య,కుతాటి సోమయ్య,తాందారి సత్తయ్య,పడాల రమేష్,దేవరకొండ జయరాజ్,షేక్ లతీఫ్,బోడ దానయ్య,లక్ష్మినర్సింహా రెడ్డి,రాజుల శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.